

టి. వెంకమాంబ

ఆ ముసురుపట్టిన సాయంకాలము మా సంభాషణ వేదాంతమునుండి, పురాణాలనుండి, ధర్మాలనుండి రానురాను షేక్స్పియర్ "హేమ్లెట్" వరకూ వచ్చి, అక్కడనుండి దయ్యాలకథలవరకూ వచ్చింది. శరీరాన్ని విడిచి ఆత్మ గాలిలో కలసిపోతుందని ఒకరూ, ఎవరి కర్మల ననుసరించి, వారు కర్మానుగుణ్యముగా జన్మిస్తారని వకరూ, వాంఛలు వీడలేక ఈ భూమిమీద కొందరి ఆత్మలు సంచరిస్తాయని వకరూ, ఎవరికి తోచినట్లు వారు ఉపన్యసిస్తున్నారు. ఇంతలో మా బంధువైన వక యదార్థవాది తనజీవితంలో జరిగిన సంఘటన యదార్థంగా చెపుతానన్నాడు.

సాధారణంగా యదార్థాలే చెపుతున్నామని చెప్పేవారి మాటలు యదార్థాలేకావు; అవి నిజంకావని తెలిసికూడా వారు చెప్తున్నంతసేపూ నిజమనే వూహతోనే వింటాము.

అదే కళలో వున్నకళ. వక చిత్రాన్ని చూస్తూ అందులోని రంగులూ అది కాగితం అని తెలిసికూడా, వాస్తవంగా వున్నట్టే భావిస్తూ ఆ కళలో లీనమైపోతాము. మా బంధువైన యదార్థవాది, చెప్పినసంగతి యదార్థమో కాదో తెలియదుగాని వినడానికి చాలా బాగున్నది.

ఆయనిలా చెప్పడం మొదలుపెట్టేడు: నా జీవితంలో అది ఒక "మైలురాయి" ఎప్పుడైనా ఆ సంఘటన జ్ఞప్తికివస్తే ఆ మైలురాయికూడా నా మనసులో బరువుగా వచ్చి కూర్చుంటుంది.

అసలు నేను చిన్నప్పుడు అతి భయస్తుడిని, గాని ఇప్పుడు మా కుటుంబములో అందరికంటే నేనే ధైర్యవంతుడిని. అంటే గొప్పసాహసాలేమీ చెయ్యలేదుగాని దెయ్యాల కథలన్నా, దెయ్యాలన్నా జడుసుకోకపోవడమే నా ధైర్యానికి తార్కాణం. మావాళ్లు తమ జీవితానుభవంలో జరిగిన వివిధ విషయాలలో ఈ దయ్యాల విచిత్ర విషయాలు చెప్పగా నేను వింతగా విన్నాను. గాని కళ్లారా చూడలేదు. మొదట్లో భయంవల్లా తర్వాత నమ్మకంలేక ఆ విషయాలు నమ్మేవాడిని కాను.

జీవితపు మజిలీలలో ఇటువంటి అపూర్వ సంఘటనలు జరుగుతవనీ, అవి కథలుగా అల్లుతే మహాగ్రంథములకింద తయారవుతవనీ మావాళ్ళ అనుభవాలవల్ల నేను నిశ్చయించేను. అనుభవంలేనివాళ్లు సులువుగా కొట్టిపారవేస్తారుగాని తప్పక నమ్మవలసినవే ఆ సంగతులని నేను ఢంకామీదకొట్టి చెపుతాను.

ఇంక వినండి నా 'మైలురాయి' గురించిన కథ. నేను ఆరోజు క్యాంపు ఎత్తివేసి ఆ గ్రామం నుండి బయలుదేరేను మా బంట్రోతు వీరాస్వామితో, రెండెడ్ల బండిమీద. ఆ గ్రామంలోవున్న వక్క అప్పన్న రెండెడ్లబండియే ప్రశస్తమైంది. ఏ ఆఫీసరయినావస్తే ఆ నందివాహనంమీదనే సాగనంపుతారు ఆ గ్రామంలోని పెద్దమనుషులు.

సాయంత్రం నాలుగుగంటలకే గ్రామమునసబుగారింట్లో ఏవో పిండివంటలతో, శర్కరామధురమైన పాలుఇచ్చి సత్కరించేరు. రెవిన్యూ ఇనస్పెక్టరుగా నేను వారి ఆదరణ అందుకొని బండిఎక్కి ప్రయాణం సాగించేను.

నేను ప్రయాణంచేస్తున్న స్థలము కళింగదేశ ప్రాంతములో కొబ్బరిచెట్లమధ్యనుంచి మీ రెప్పుడూ కళింగసీమను చూడలేదేమో?

ఆహా? ఆ కళింగదేశపు పేరు వినగానే అశోకచక్రవర్తి, అశోకుని కళింగ యుద్ధము, బౌద్ధమతము, మీకు జ్ఞప్తికిరాదా? ఆ చక్రవర్తికీర్తి దేశదేశాలునిండడం, బౌద్ధధర్మాలు, బౌద్ధ స్తూపాలవల్ల నేకదా?

"హ్యూయానుత్సాంగు" వర్ణించిన కళింగ ప్రాంతపు కీకారణ్యములు ఇపుడు చాలా వరకూపోయి మనోజ్ఞములైన కొబ్బరి, అరటి తోటలలో, చల్లటి సాగరతరంగాలమీద నుండి వుయ్యాలలూగుతూవచ్చిన మలయమారుతముతో, మహేంద్రనగ శిఖర రమణీయతతో మనోహరముగా వుంటుంది.

ఆ చల్లటి కొబ్బరి తోటల మధ్యనుంచి మా బండి తిన్నగా సముద్రతీరపు ఇసుకదారి పట్టినది. ఒక ప్రక్క వుత్తుంగ తరంగాలతో నింగికంటుతున్న కడలి కెరటాలు, ఇంకొక ప్రక్క పెండ్లిపందిరివలె దట్టమైన కొమ్మలతో నింగికంటుతున్న నారికేళ వృక్షాలు, తెల్లటి ఇసుకబాట, చల్లటి గాలి, ఎంత బాగున్నది, ఆ సాయంకాలపు నా ప్రయాణము!

మా వీరాస్వామి బండిలో కూర్చొని సాగరసంగీతము జోలపాట అనుకున్నాడో? ఏమో? అలా నిద్రాదేవి వడిలో వరిగిపోయేడు. మా బండి అప్పలస్వామి మట్టుకు ఏదో ఏలపాట కడలి కెరటాల ధ్వనికి శ్రుతిగా పాడుతున్నాడు.

నాలో మంచి హుషారు పుట్టినది. బండితోపాటు నా మనసు కూడా ప్రయాణం సాగిస్తున్నది, మధురమైన సాహిత్య వీధుల్లోకి.

నాకే కవిత్వం వస్తే ఈ ప్రకృతి దృశ్యాలని ఎంత చక్కగా వర్ణించి వుండేవాడిని? గాని నాకు వూహలు తప్ప పద్యాలల్లడం చేతకాదు, పోనీ వెంట నొక చక్కని అమ్మాయివుంటే ఎంత బాగుండేది? ఇద్దరం కలసి ఈ చల్లటి సంధ్యా రాగంలో మా రాగాలు కూడా కలపి వుండే వాళ్లము.

ఈ వూహాలలో నేను వుండగా బండి అప్పన్న ఏవో తన చిన్ననాటి ముచ్చట్లు, ఈ కళింగప్రాంతపు యువతీమణుల సౌందర్యము, వారి చర్యలు, తన అనుభవాలు చెపుతున్నాడు. అప్పన్న మాటలు చెవులలోకి వెళ్తున్నవిగాని మనసులోకి వెళ్ళలేక పోయినవి.

ఇంతలో గెలలతో వూగుతున్న కొబ్బరిచెట్లని చూడగానే తియ్యని నీళ్లు తాగాలనే బుద్ధిపుట్టింది. ఇంకా మా గమ్యస్థానం చేరేటప్పటికి రెండు మూడు గంటలు పడుతుంది. ఈలోపున కొన్ని కొబ్బరిబొండాలు మా బండిలో పెట్టుకుంటే ఎందుకైనా మంచిదని బండి అప్పన్నతో నా అనుమానం చెప్పేను. సరే లెండి ముందువచ్చే తోటలో తీసుకుంటా నన్నాడు.

ఆ తోటదగ్గరకు మా బండి వచ్చింది. కంచె ముందు బండి ఆపి తోటలోకి వెళ్ళి నాలుగు కొబ్బరికాయలు పట్టుకు వచ్చేడు. నేను డబ్బు లివ్వబోతుంటే, "వద్దు బాబు! వారు పుచ్చుకోరు. మీలాంటివారు తోవలో అడిగితే ఇస్తారుగాని అలా డబ్బు తీసుకోరు. చాలా మర్యాదస్థులండి ఈ కాళింగులు," అంటూ రెండు కాయలు కొట్టి నా చేతికిచ్చి వాడు బండి ఎక్కి తోలడం మొదలుపెట్టేడు. ఆ చల్లటి కొబ్బరి నీరు తాగి ఆ వట్టి కాయలు విసిరి వేయడానికి అటువైపు తిరగగా నా కళ్లు వక్కసారి జిగేల్ మన్నవి.

* * *

2

ఇంతసేపూ ఆ ప్రదేశంలో ఎవ్వరూ లేరు. మనుష్యుల జాడేలేదు? ఒక్కసారే ఏ దిక్కు

దహేకాలనుండో నన్ను కటాక్షించటానికి కోర్చిన దేవకన్యవలె ఒక సుందరి నా బండి "కనే వస్తున్నది. నేను కలేమోననుకొని ళ్ళు బాగానలుపుకొని చూసేను నిజంగా పోరు తెలివిలోనే వున్నాను.

అందలకాదు? యదార్థంగా చక్కని లావణ్యా "నా వెనుకనే వస్తున్నది. ఎంత అందం? 'పైకి సౌకుమార్యం?

హ్యాతమె పాదాలు ఎంత సున్నితంగా వేసి వాడస్తున్నది. అవి భూమికి తగిలితే కందిపోత వేమో నన్నంత వయ్యారంగా నడుస్తున్నది. గాలిలో ఆమె కట్టుకొన్న తెల్లటి చీర ఎగు స్తూ వంపులుతిరిగిన ఆమె శరీరలావణ్యాన్ని కొకటిస్తున్నది. గాలికి ఎగి ముఖంమీద పడిన ట్టు చంద్రబింబంమీద పడుతున్న నీలి మేఘాలవలె వున్నది. తామరతూండ్లవంటి తెల్లని చేతులు, సన్ననైన నడుము బిగించి కట్టిన వడికట్టులోనుండి వెడల్పాటి జరీ చీర చెరగులు తళతళ మెరుస్తున్నవి.

అస్తమిస్తున్న సూర్యకాంతి మీదపడి ఆమె బంగారుపూతపూసిన దంతపు బొమ్మ వలె వున్నది. ఆమె బట్టకట్టు, తలకట్టు చూస్తే కళింగదేశసుందరి అని స్పష్టపడుతున్నది. గాని ఆమె చక్కదనం చూస్తే, ఏ ఊర్వశో అనుకోవాలి. ఎంత వయ్యారంగా నడుస్తుంది?

మన పూర్వకవులు వర్ణించిన కలహంస నడకలు ఇవే గాబోలు ననుకున్నాను. వోరగా కొంటెగా ఆమె చూసిన చూపులు నా గుండెల్లో గుచ్చుకొన్నవి. గాలం వేసినట్టు నా మనస్సుని లాగుకొన్నవి.

ఆ కళింగసుందరిని చూసి చూపు త్రిప్పుకో లేక మాట నోటినుండి రాక అలా చూస్తూ కూర్చున్నాను. ఆమె మా బండివెనక వయ్యా రంగా నడుస్తూ నావైపు కొంటెగా చూస్తూ నేను నీరుతాగి పడవేసిన కొబ్బరికాయను పట్టుకొని తినడం మొదలుపెట్టినది.

ఈ కళింగంలో కొబ్బరికాయలకు ఫల సంపదకూ లోటులేదు. అందరూ పుష్టిగా, బలంగా వుంటారు. స్త్రీలు అతి చక్కని వారని పేరు. అందులో ఈమె మంచి హోదా బరి అయిన కళింగ గృహస్తుని కుమార్తెవలె వున్నది. వారికి ఇటువంటి కొబ్బరికాయలు వక లెక్కకాదు.

నామీద ఆమెకుగల అనురాగం వ్యక్తం చెయటానికి ఈ తినిపడవేసిన కాయను ఆమె తినడం. ఆమెకు అంతకన్నా భావం వ్యక్తం చేసే సులువు తట్టలేదేమో?

అయ్యో? నాగురించి ఆమె లేత సుకుమార పాదాలు కందగా నడచివస్తోంటే నేను బండి మీద హాయిగా కూర్చొని చూస్తున్నానే? నేనుకూడా దిగి ఆమె ననుసరిస్తే?

ఏమో? తీరా వెళ్ళినతర్వాత ఏ కొబ్బరి తోటలలోకో ఆమె మాయమయితే? నేను పోల్చుకోగలనా?

ఇంతకూ ఆమె వుద్దేశమేమిటో తెలుసుకో కుండా నేను ఇలా భావిస్తే తర్వాత అవమా నింప బడతానేమో? ఏమో ఎవరికెరుక?

"క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్" అని వూరకే అన్నాడా పెద్దనార్యుడు.

ఆహా? ముందే ఏమన్నా అంటే తెలియనట్లు తప్పుకుంటారు. పోనీ? కొంచెంసేపు చూద్దా మని నిబ్బరంగా కూర్చున్నాను. గాని నా చూపులు ఎంత తిప్పుకుందామన్నా ఆమె నుంచి తిప్పలేకపోయేను. ఈ కొద్ది సేపటికే నన్ను ఎంత ఆకర్షణలో ముంచినది. ఆమె అందం ఆమె జాలిచూపులు నా గుండెల్లో దూసుకొని మదుని వాడి ములుకులవలె గుచ్చుకొన్నవి.

3

ఇంతట్లో మా బండి తోటలు దాటి పొలాల గట్ల వరకూ వచ్చింది. ఇంకొక రెండుమైళ్ళు వుంటుంది మా గ్రామం సమీపించడానికి. ఆమె ఏ గ్రామం వెళు తున్నదో? సరుకులకోసరమై పక్క గ్రామాని కెళుతున్నదేమో? లేక....................

ఆ వుదయిస్తున్న చంద్రకిరణాలు ఆమె కెరటాల జుట్టుమీద, నునుపైన చెంపలమీద పడి మెరుస్తున్నవి. చీరచెరుగు జరీ మెరుస్తు న్నది. అభిసారికవలె ఆమె బెదరు చూపు లతో నడుస్తున్నది. అది కార్తిక బహుళ పాడ్యమి గాబోలు. వక గడియ ఆలస్యంగా వుదయించేడు, వక కళనుపీడిన శరచ్చం ద్రుడు. శరదృతువు అందమంతా చంద్రుని లోను వెన్నెలలోను వుంటుంది. తేలికైన మబ్బులు దూది పింజలవలె ఒక ప్రక్క నుండి వక ప్రక్కకు కదులుతూ వెన్నెల కాంతిపడి శారదాదేవి వాహనాలయిన హంసలవలె కదలుతున్నవి.

హంసనడకలతో మాతోపాటు శరల్లక్ష్మి వస్తున్నదా అన్నట్లు తెల్లటి చీరతో అలపు లేని నడకతో వస్తున్నది ఆమె. నన్ను చూసి ఏమనుకొన్నదో? రసికత్వములేని నవనాగరి కతా వేషధారి ననుకున్నదేమో?

అప్పన్నను సలహా అడిగితేనో? తీరా అప్పన్న హేళనచేస్తే ఆమె ఏమనుకుం టుంది?

నేను కూర్చున్న రెండెడ్లబండి దివ్య రథమువలె వున్నది. అది దేవలోకానికి బాటవలెనే వున్నది. ఆమె కేవలం నన్ను కటాక్షించడానికి వచ్చిన ఊర్వసి! ఇంకా ఏవో వూహిస్తున్నాను.

మా వీరాస్వామి నిద్రలో ఏదో పలవరిం చేడు. అప్పన్న నన్ను హెచ్చరించి, మళ్ళీ ఏదో చరణం అందుకొన్నాడు. మెల్లిగా అప్పన్నను పిలిచి 'మన బండితో ఎవరో వక చక్కని అమ్మాయి వస్తున్నది. నా వైపే చూస్తున్నది' అన్నాను గుండె నిబ్బరం చేసు కొని.

అప్పన్న తిరిగి చూడకుండానే వెక్కి రింపుగా అన్నాడు.

"మళ్లీ తయారయిందీ? అది అలాగేలెండి. మీవంటి మారాజులువస్తే ఆ రెంట పడతా దండి, మీరు దానిపక్క సూడకండి, పూరు దగ్గర పడ్డాది. మనకి దాని తంటా వదలి పోతాదిలెండి, బాబూ" అంటూ మళ్లీ ఏల పాట పాడడం మొదలెట్టేడు.

"జొన్నసేనిలోని, సొగసుకత్తెను చూసి
నిన్న టేలనుండి, నిదుర లేదు
దానినన్ను కలిపి దయచేయు మాధవా
పొన్నపూలతోటి పూజసేతును"

అంటూ ఏదో హుషార్‌గా పాడుతున్నాడు. నిజంగా, ఏదేమన్నా నాకు ఈసుందరితో హాయిగా ఈ పచ్చని చేలలో ఈసాగర తీరాన్ని మనసులు కలిసేటట్లు అనుగ్రహిస్తే పొన్నపూలతోటే పూజచేసేవుందును అని అనుకున్నాను. ఈ అప్పన్నతో ఎందుకు చెప్పేను? వాడెంత చులకనగా అన్నాడు, గాని వాడభిప్రాయంతో నాకేమి?

FZY-35 TEL



Zam-Buk
జామ్-బక్
పుండు బాధిత
పాదములను త్వరలో
శమన పర్చును

అమూల్య సుగుణములన్నిటితో గూడిన జామ్-బక్, ప్రపంచంలో కల్లా అత్యుత్తమ చర్మ అయింట్‌మెంట్. జామ్-బక్ చర్మ రంధ్రములలోనికిపోయి, బాధిత పాద కండరములను శమన పర్చును మరియు వాపును నిరోధించును



జామ్-బక్ ఇతర చర్మ వ్యాధులన్నిటికిన్ని గాయములకు కూడ అద్భుత నివారిణి.

అంత క్రొవ్వు దీనితో కంపరేదని గ్యారంటీ చేయబడినది అన్ని మందుల షాపులందునూ దొరకును.

సోల్ ఏజం . . . . పని,
88, నైనప్పనాయక్ వీధి, మద్రాసు.

మైలురాయి

ఈ అప్పన్న బండినీ, ఈ వీరాస్వామినీ వీళ్లందరినీ వదలి నేను ఇక్కడ దిగిపోయి ఈకళింగ సుందరితో దివ్యలోకాలలో తేలి పోతేనో?

ఈమనసు తెలిసికోలేని మనుష్యులూ, ఈ వుద్యోగం ఇవన్నీ వదలి, ఈ స్వప్నలోకం వంటి సొగసైన ప్రదేశంలో ఈ స్వప్న సుందరితో కలలలో కరగిపోతే ఎంతహాయి? మళ్లీ ఆమె నావైపు దీనంగా చూసింది. ఎంత జాలిగా ఆమె మనసులోని బాధను, వాంఛను వ్యక్తంచేసే చూపు? గాలంవలె గుచ్చుకొనే చూపు? మాటలతో చెప్పలేని మూగభావాలు వ్యక్తంచేసేచూపు? మెల్లిగా బండిదిగడానికి ప్రయత్నించేను. మా గ్రామ సమీపంలోని మైలురాయివద్దకు మాబండివచ్చింది. కోనేటి వద్దనేవున్న మైలురాయివద్ద ఆమెనిలిచింది.

నేను బండిలోనుండి వక్క గెంతు గెంతిబోయాను, గాని నేను గెంతకుండా మా వీరాస్వామి బలిష్ఠములైన చేతులు అడ్డినవి. ఇంతట్లో బండి అప్పన్న వక్క కేక పెట్టేడు. నేను నిశ్చేష్టునివలె వుండిపోయేను. ఇంతట్లో ఆసుందరి ఒక్క దీనమైన చూపుచూసి ఆ కోనేట్లో గెంతివేసింది.

నేను కెవ్వుమని కేకవేసేను, అప్పన్న నన్ను వుద్దేశించి అంటున్నాడు.

"సరిపోయింది బాబూ? వీరాస్వామి చూడకపోతే ఈవేళ దానితో గెంతివేసి ఏమైపోయేవారో? దాని వగలకు మాయలకు ఎందరో ఈలా అయేరు. మంచిపని చేయబోయారు? అని నవ్వుతున్నాడు. వాడి నవ్వు అంతకంతకూ వికవికలూ, పకపకలుగా మారింది. నాకు అప్పన్నమీద చాలా కోపం వచ్చింది. వాడికేమి తెలుసు ఆ చూపులలో సౌందర్యం అనుకున్నాను. 'అయ్యో ఎంత సాహసం చేసింది. మగవాడినయిన నాకు ఆసాహసం లేకపోయింది' అని అన్నాను గట్టిగా, మళ్లీ అప్పన అందుకొన్నాడు.

'అది ఇప్పుడేలేస్తాది ఆకోనేట్లోనుంచి. దానికేమిపని మరి' అన్నాడు. అయితే ఆమెకు ఈతవచ్చు కాబోలు? ఆ చల్లని జలములలో కొంచెంసేపు విశ్రాంతి తీసుకుంటుంది గాబోలు అనుకున్నాను.

ఆ మైలురాయి నాదృష్టిపథంలో ఇంకా వున్నది. అప్పన్న మళ్లీ అంటున్నాడు. "ఆమైలురాయి దాని నివాసం. అదిదాటి ఇటువైపు రాదు. ఇంతసేపు మీరు దాన్ని చూసి ఏమనుకున్నాగా?" అన్నాడు.

"చక్కటి కళింగసుందరి" అనుకున్నాను అన్నాను నేను. "బలే, బాగా అనుకున్నారండీ? ముందే చెప్పితే మీరు జడుస్తారని నేను చెప్పలేదు. అది [illegible]మినీ దెయ్యం" అన్నాడు. వళ్లంతా వక్కసారి చల్లబడిపోయింది. నోటమాట రాలేదు, గాని ఆమె దెయ్యం అంటే నమ్మలేకపోయేను. ఇప్పటికీ నేను అలా భావించలేను. కళింగ సుందరి అనే నేను తలుస్తాను.

తనకథ సమాప్తి చేసేడా యదార్థవాది. మా అందరి హృదయాలలోనూ పెద్ద మైలురాయి బరువుగావచ్చి కూర్చున్నది ఆసుందరితోసహా. మాహృదయాలుకూడ బరువైనవి.

★

రెబ్బాప్రగడ రేడియో

[27 వ పేజి తరువాయి]

టక సంగీత రణగొణ ధ్వని అతని కర్ణాలకు సోకింది. వెంటనే రేడియో ఆపేశాడు.

అసలు ఏదైనా కళ ప్రయోజనం ఆనందించడం. మనది కదా అనే వుదేశంతో ప్రతీదాన్ని గొప్ప చేసుకుని, మార్పు సహించక, బాధగానైనా భరించాలనుకోవడంలో తెలివి ఏమిటో అనుకున్నాడు. నాలుగున్నరకు సిలోన్ నుండి తెలుగులో పాటలు వచ్చాయి. వాయిస్ ఆఫ్ అమెరికా వాళ్ళుకూడా తెలుగులో పాటలు ప్రసారం చేస్తారని వాళ్ళ కార్యక్రమంలో అనగా విన్నాడు. అయినా అతనికి సంతోషం కలగలేదు. తెలుగు వారికి ఇన్ని బ్రాడ్ కాస్టింగ్ స్టేషన్‌లు వుండగా పాటల కోసం సిలోన్, అమెరికాల వైపు తిరగాల్సినదుస్థితి రావడం దురదృష్టం అనిపించిందతనికి.

రాత్రి అతను విచారకరంగా కనపడ్డాడు.

భార్య, "ఏమిటండీ, అట్లా వున్నారు?" అంది.

"రేడియో కొనడం శుద్ధ దండుగ"

"ఎందువల్ల? "

"రోజుకి ఓగంటైనా—కనీసం—తెలుగులో పాటలు వినడానికి ఆంధ్రులు నోచుకోలేదు. పట్టుమని పదినిమిషాలకంటే రానేరావు. దానికైనా కనిపెట్టెక్కుర్చోవాలి" అన్నాడు.

"మీ రెప్పుడూ ఇంతే లెండి. రేడియో కొనేవరకూ ఓ ఆత్రుత; కొన్నాక ఓ ఆందోళన. అదీగాక ఈమధ్యేగా ఆంధ్ర ప్రదేశ్ వచ్చింది. ఆంధ్రుల అదృష్టమంతా ముందే వుంది. విచారించకండి, మీకు ఓగంటైనా తెలుగులో లఘు సంగీతంగాని, సినిమా పాటలుకాని వినే అవకాశం కల్పిస్తాం" అంది ఓ స్టేషన్ డైరక్టర్‌లా.

"అదీ చూద్దాంగా" అని రెబ్బాప్రగడ వ్యంగ్యంగా అన్నాడు. ★

శుభ్రమైన, గట్టి పళ్లు

ఆక్టివ్ క్లోరోఫిల్ గల
అద్భుతమైన ఆకుపచ్చని
కోలినోస్' టూత్‌పేస్ట్



* మీ పళ్లను శుభ్రముగా మరియు మెరుస్తూ ఉండేలా ఉంచును
* దంత క్షయాన్ని కలిగించే క్రిములను అడ్డును
* మీ యిగుళ్లను గట్టిగా ఉంచుటలో సహాయపడును
* నోటి దుర్వాసనను తొలగించును

'కోలినోస్' ప్రత్యేకత దాని రుచినే!

GK. 3029

జియాఫ్రే మేనర్సు & కంపెని ప్రైవేట్, లిమిటెడ్

RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.

ఎడ్రెస్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాదు - 2.